## 220 క్రీస్తు పునరుత్థానము

రా – తోడి (చాయ: వారు భాగ్యవంతు లౌదురు) తా – ఆది

యేసు పునరుత్థానమాయెను – చావునొంది క్రీ – స్తేను పునరుత్థానమాయెను = యేసు పునరుత్థానమాయె – దాసులెల్ల నుతింప వింతగ – భాసురంబుగ భక్తులన్బర – వాసులుగఁ దాఁజేయు నిప్పుడు ॥యేసు॥

1. బేధపడి యా సిల్వమీఁదను – దుష్టాత్మ లాయన – నాదరంబుగఁ బట్టి మోదను = పాదుకొని ప్రేమన్మతిన్పరి – పంధి జనుల గావుమంచును – సాదరంబుగ వేఁడె తండ్రిని – శత్రులను రక్షింప నిప్పుడు ॥యేసు॥

2. దుష్టజను లేతెంచుచున్నారు – నన్నుఁబట్టి చాలఁగ – గష్టపెట్టఁ దలంచుకొన్నారు = విష్టపంబున సిల్వమీఁదను – వేదన క్రూరముగ బెట్టుచు – భ్రష్టులైనను బాసిమీరఁక – పారిపోయెదరంచు నిప్పుడు ॥యేసు॥

3. ఆమహిన్పరి శుద్ధవంతుఁడై – జన్మించె దేవుని – నీయందున నీతిమంతుఁడై = యీ మహిని బోధింప దోష వి – హీనుఁడైన నిరపరాధిని – స్వామి ద్రోహిగ నెంచి యూదులు – చంపి పూడిచిపెట్ట నిప్పుడు ॥యేసు॥

– మిక్కిలి నమూయేలు

## 221 *Low in the Grave He Lay*

1. యేసు సమాధిలో
పరుండియుండి
వాసిగ మూఁడవ
నాఁడు లేచెన్.

॥ లేచెన్ సమాధినుండి
మృత్యువుపై విజయమొంది
శత్రువు నోడించి జయశాలియై
నాత్యముం జీవించ
మధ్యవర్తియై;
లేచెను! లేచెను
హల్లెలూయ! లేచెను ॥

2. వ్యర్థమే కావలి
సమాధియొద్ద
వ్యర్థంబు ముద్రయు
యేసూప్రభూ!

3. మృత్యుబంధంబులన్
నిత్యుండు త్రెంచెన్
స్తుత్యుండు జయించెన్
జయం! జయం!

– రాబర్ట్ లౌరీ
అను : ఒంగోలు దావీదు



## 222 *Christ the Lord is Risen Today*

1. క్రీస్తు నేడు లేచెను
ఆ ఆ ఆ హల్లెలూయ
మర్త్యదూత సంఘమా
ఆ ఆ ఆ హల్లెలూయ
భూమి నాకసంబులో
ఆ ఆ ఆ హల్లెలూయ
బాడుమిందు చేతను
ఆ ఆ ఆ హల్లెలూయ.

2. మోక్ష మియ్య నాథుడు
ఆ ఆ ఆ హల్లెలూయ
యుద్ధమాడి గెల్చెను
ఆ ఆ ఆ హల్లెలూయ
సూర్యుఁడుద్భవింపగ
ఆ ఆ ఆ హల్లెలూయ
చీకటుల్ గతించెను
ఆ ఆ ఆ హల్లెలూయ.

3. బండ, ముద్ర, కావలి
ఆ ఆ ఆ హల్లెలూయ
అన్ని వ్యర్థమైనవి
ఆ ఆ ఆ హల్లెలూయ
యేసు నరకంబును
ఆ ఆ ఆ హల్లెలూయ
గెల్చి ముక్తిఁ దెచ్చెను
ఆ ఆ ఆ హల్లెలూయ.

4. క్రీస్తు లేచినప్పుడు
ఆ ఆ ఆ హల్లెలూయ
చావుముల్లు త్రుంచెను
ఆ ఆ ఆ హల్లెలూయ
ఎల్లవారిఁ బ్రోచును
ఆ ఆ ఆ హల్లెలూయ
మృత్యువింక గెల్వదు
ఆ ఆ ఆ హల్లెలూయ.

5. యేసు మృతి గెల్చెను
ఆ ఆ ఆ హల్లెలూయ
మేము కూడ గెల్తుము
ఆ ఆ ఆ హల్లెలూయ
యేసుఁడుండు చోటుకు
ఆ ఆ ఆ హల్లెలూయ
మేము కూడఁ బోదుము
ఆ ఆ ఆ హల్లెలూయ.

6. భూమి నాకసంబులో
ఆ ఆ ఆ హల్లెలూయ
యేసు, నీకు స్తోత్రము
ఆ ఆ ఆ హల్లెలూయ
మృత్యు సంహారకుండ
ఆ ఆ ఆ హల్లెలూయ
నీదె నిత్యజయము
ఆ ఆ ఆ హల్లెలూయ.

– చార్లెస్ వెస్లీ
అను: జాన్ అబెర్లీ